# పుస్తక సమీక్ష

## శ్రీరామ కర్ణామృత రస వైవిధ్య పరిచయం





మార్గే మార్గే శాఖినాం రత్నవేదీ/ వేద్యాం వేద్యాం కిన్నరీ వృందగీతం/ గీతే గీతే మంజులాలాగోష్ఠీ/ గోష్ఠం గోష్ఠం త్వత్కథా రామచంద్ర... అంటుంది శ్రీరామకర్ణామృతం 1వ ఆశ్వాసంలోని 64వ శ్లోకం. అంటే నేను నడిచే ప్రతి మార్గంలో ఎన్నో చెట్లకొమ్మల మీద రత్న వేదికలు కనిపిస్తున్నాయి. ఆ వేదికలన్నిటిపైన కిన్నర స్త్రీల బృందాలు గీతాలు పాడుతున్నాయి. ఆ గీతాలతోనూ, మంజులమైన ఆలాపనతోనూ కూడిన సభలు అనేకంగా జరుగుతున్నాయి. ఆ సభలన్నిటిలో ఓ రామచంద్రా! నీ కథనే పాడుతున్నారు. రామభక్తులకు రామకథను పాడటమే జన్మ సార్థకత. ఇక ఎవరి రూపం మునులకు ఆనందం కలిగిస్తుందో, ఎవరి బాణం శత్రువులను, లోకంలోని చెడును తొలగించి వేస్తుందో, ఏ దైవం సర్వజనుల అంతరంగాలలో కదలాడుతుందో, అలాంటి సర్వరూపుడైన శ్రీరాముణ్ని కీర్తిస్తూ ఆదిశంకరాచార్యులు రాసినట్లుగా చెబుతున్న నాలుగు ఆశ్వాసాల 'శ్రీరామ కర్ణామృతం' కావ్యానికి నేతి సూర్యనారాయణశర్మ చక్కటి తెలుగు అనువాదం చేశారు. ఈ పుస్తకం ద్వారా శ్రీరామ కర్ణామృతంలోని రస వైవిధ్యాన్ని నేటి పాఠకులకు పరిచయం చేసే ప్రయత్నం చేశారు శర్మ. దీనితోపాటు భారతీయులు భక్తితో స్మరించుకుని తరించడానికి ఆదిశంకరాచార్యులు అందించిన అచ్యుతాష్టకం, కృష్ణాష్టకం, లక్ష్మీనృసింహ కరావలంబ స్తోత్రం, రంగనాథాష్టకం, పాండురంగాష్టకం లాంటి 23 విష్ణు స్తోత్రాలకు సరళమైన తెలుగు అనువాదం చేశారు. మనం దేవాలయాల్లోనో, భక్తి కార్యక్రమాల్లోనో వినే ఈ స్తోత్రాలను అనువాద సహితంగా చదివి వాటి అంతరార్థం గ్రహించడానికి సూర్యనారాయణశర్మ రాసిన ఈ రెండు పుస్తకాలు ఉపకరిస్తాయి.

**శ్రీరామ కర్ణామృతం** **పేజీలు:** 177; **ధర:** రూ. 200

**విష్ణు చింతనమ్** **పేజీలు:** 161; **ధర:** రూ. 200

**రచన/ వ్యాఖ్య:** నేతి సూర్యనారాయణశర్మ, **ప్రచురణ:** శంకర భారతి
**ప్రతులకు: ఫోన్:** 99517 48340

### బుక్ షెల్ఫ్



**సామెతల ఆమెత**

**రచన:** బిందుమాధవి మద్దూరి
**పేజీలు:** 179;
**ధర:** రూ. 150
**ప్రతులకు:**
**ఫోన్:** 94917 27272



**ప్రధాని గారు**

**రచన:** ఎస్.గణపతిరావు
**పేజీలు:** 129;
**ధర:** రూ. 150
**ప్రతులకు:**
**ఫోన్:** 96522 94856

## ఘనం.. పీవీ వనం



### ఇంటింటి దైవం.. తులసి

ఇంటింటా ఉంటుంది తులసి. ప్రతి వాకిట్లో పలకరిస్తుంది తులసి. హిందువులకు పవిత్రమైన మొక్క ఇది. ఆధ్యాత్మికంగానే కాదు ఔషధ పరంగానూ ప్రాధాన్యం కలిగినది. తులసి సులభంగా పెరుగుతుంది. ఆకులు మంచి వాసన కలిగి ఉంటాయి. తులసి పువ్వులు చాలా చిన్నగా ఉంటాయి. వీటి ఆకృతి అద్భుతంగా ఉంటుంది. తులసి పువ్వు ఆకారంలో బంగారు నగలు చేయించుకుంటారు.

తులసి దేవతార్చనలో అగ్రభాగాన నిలుస్తుంది. భాగవతంలో తులసి ప్రస్తావన ఉంది. సత్యభామ తన సమస్త సంపదలను శ్రీకృష్ణునితో తులాభారానికి ప్రయత్నిస్తుంది. కానీ, సమతూకం సాధ్యపడదు. కానీ, రుక్మిణి భక్తితో సమర్పించిన ఒక్క తులసి దళానికి శ్రీకృష్ణుడు తులతూగుతాడు. అంత మహిమ గలది ఈ తులసిదళం. వైష్ణవ దేవాలయాలను తులసి దళంతో చేసిన హారాలను అలంకరిస్తారు. స్నానానంతరం ప్రతి హిందువు తులసి మొక్కను పూజించి, నీళ్లు పోసిన తర్వాత దైనందిన జీవితం ప్రారంభిస్తాడు. మా వనంలో నాలుగు రకాల తులసి మొక్కలున్నాయి. లక్ష్మీ తులసి, కృష్ణ తులసి, రామ తులసి, కర్పూర తులసి.

తులసి అనేక ఔషధ గుణాలకు నిలయం. వర్షాకాలం మొదలు కాగానే మా అమ్మ కషాయం కాచేది. తులసి ఆకులు, ఓమ, శొంఠి కలిపి డికాక్షన్ లాంటిది కలిపి వడగట్టేది. గోరు వెచ్చగా ఉన్నప్పుడు తేనె కలిపి తాగించేది. తులసి ఆకులు తినొచ్చు. టీలో కూడా కాచుకోవచ్చు. తులసి ఆకులో యాంటి ఫంగల్, యాంటి బ్యాక్టీరియల్, యాంటి వైరల్ గుణాలున్నాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గిస్తుంది.

- తులిసి అనేక ఆయుర్వేద మూలికలతో ఔషధ తయారీలో కీలకంగా పని చేస్తుంది.
- వంటినొప్పులు, మైగ్రేన్ తలనొప్పిని తగ్గిస్తుంది.
- తులసి పెరిగే ప్రాంతానికి కొన్ని రకాల కీటకాలు రావు.
- తులసి దళాలను నూరి ఫేస్ మాస్క్‌గా రాసుకోవచ్చు.
- తులసి గుండె, దంత ఆరోగ్యానికి మంచిది.
- ఇంటి వాస్తు దోషాలను తొలగిస్తుందని కూడా నమ్ముతారు.

**- ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, పీవీ కూతురు**

(...13వ పేజీ తరువాయి)

**అది ఎవరు?**

### సమాధానం

టైలర్ల దగ్గర మనం ఏదైనా షర్ట్‌ను స్టిచ్చింగ్ చేయిస్తే, కాలర్ దగ్గర ఆ టైలర్ షాప్ లేబుల్ వేస్తారన్న విషయం తెలిసిందే. అంతేకాదు. కొలతలు తీసుకొనేప్పుడు దర్జీ.. షర్ట్ పీస్‌లోని చిన్న ముక్కను కత్తిరించి ఎవరు కుట్టిస్తున్నారో ఆ వ్యక్తి వివరాలు ఉన్న పేజీకి ఆ ముక్కను శాంపిల్‌గా స్టాపిల్ చేస్తాడు. ఆర్డర్లు తారుమారు కాకుండా ఉండేందుకే ఇలా చేస్తాడు. ఈ విషయం తెలిసిన రుద్ర.. సూట్‌కేసులోని షర్ట్స్, ప్యాంట్స్ సాయంతో టైలర్ షాప్‌ను, తద్వారా శ్రీనివాస్ వివరాలను తెలుసుకొన్నాడు. ఫోన్ స్పీకర్ ఆన్ చేసి శారద అడ్డంగా దొరికిపోవడం కేసును మరింత ఈజీగా సాల్వ్ చేయడానికి రుద్రకు సాయపడింది.